# <u>Digital India</u>

The **NSS Unit of Usharama College of Engineering and Technology** organized a **“Digital India” awareness program** at **Pottipadu Village** as part of its community service activities. The main objective of the program was to **create awareness among villagers about digital literacy, digital payments, and online public services** provided by the Government of India under the Digital India initiative.

During the program, **NSS volunteers** conducted **door-to-door campaigns** to educate villagers about **cashless transactions, UPI apps, online banking, and government digital portals** such as DigiLocker and UMANG. Demonstrations were given on how to perform secure online payments and use smartphones for essential government and financial services.

The program was inaugurated by **Principal Dr. G. V. K. S. V. Prasad**, who appreciated the NSS Unit’s efforts in promoting digital awareness among rural citizens. **NSS Programme Officer Dr. V. Srihari Babu** guided and supervised the volunteers throughout the activity.

More than **50 NSS volunteers** actively participated in the event and interacted with the villagers, ensuring that every household received information on the benefits and safe practices of digital transactions.

The villagers expressed appreciation for the students’ initiative and showed interest in adopting digital payment methods. The event successfully contributed to the goal of transforming rural areas towards **digital empowerment and inclusivity**.










S



# పొట్టిపాడు లో ఘనంగా డిజిటల్ఇండియాకార్యక్రమం




**గన్నవరం (తెలుగు తేజం ప్రతినిధి)** తేలప్రోలు ఉషారామ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో పొట్టిపాడు గ్రామంలో "డిజిటల్ఇండియా" కార్యక్రమం సోమవారం ఘనంగానిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రధాన అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ .వి.కె.ఎస్.వి. ప్రసాద్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, "డిజిటల్ ఇండియా ఉద్యమం గ్రామీణ ప్రాంతాల్లో సమాచార సాంకేతిక వినియోగాన్ని పెంచి, ప్రజలకు పారదర్శకమైన మరియు సులభమైన సేవలను అందించడమే లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి డిజిటల్ చెల్లింపుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు యూపీఐ, ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి డిజిటల్ పేమెంట్ విధానాల వాడకం, వాటి సౌలభ్యం, భద్రతా చర్యల గురించి వివరించారు. అలాగే ప్రభుత్వ ఆన్‌లైన్ సేవలు, బ్యాంకింగసౌకర్యాలు, డిజిటల్ లావాదేవీల ద్వారా సమయం ఆదా చేసే ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలకు ఆధార్ ఆధారిత సేవలు, డిజిటల్ పేమెంట్స్, ఆన్‌లైన్ హెల్త్ , ఎడ్యుకేషనసౌకర్యాలు వంటి అంశాలపై వివరణ ఇచ్చి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

---

ABN ఆంధ్రజ్యోతి

## డిజిటల్ సేవలపై అవగాహన

**ఉంగుటూరు, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) :** గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ మౌలికసదుపాయాలను మెరుగుపరచి, హైస్పీడ్ ఇంటర్నెట్ వినియోగాన్ని పెంచడం ద్వారా సమాచార, సాంకేతిక సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించడమే డిజిటల్ ఇండియా లక్ష్యమని తేలప్రోలు ఉషా రామ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్ అన్నారు. స్థానిక కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం పొట్టిపాడులో డిజిటల్ ఇండియా సేవలపై ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.శ్రీహరిబాబు, వలంటీర్లు పాల్గొన్నారు.

---

## ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో "డిజిటల్ ఇండియా" కార్యక్రమం




**ఉంగుటూరు, ఉదయతార** : పొట్టిపాడు గ్రామంలో ఉషారామ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "డిజిటల్ ఇండియా" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి కె ఎస్ వి ప్రసాద్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. "డిజిటల్ ఇండియా ఉద్యమం గ్రామీణ ప్రాంతాల్లో సమాచార సాంకేతిక వినియోగాన్ని పెంచి, ప్రజలకు పారదర్శకమైన మరియు సులభమైన సేవలను అందించడమే లక్ష్యం" మని వివరించారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి డిజిటల్ చెల్లింపుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు యూపీఐ, ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి డిజిటల్ పేమెంట్ విధానాల వాడకం, వాటి సౌలభ్యం, భద్రతా చర్యల గురించి వివరించారు. అలాగే ప్రభుత్వ ఆన్‌లైన్ సేవలు, బ్యాంకింగ్ సౌకర్యాలు, డిజిటల్ లావాదేవీల ద్వారా సమయం ఆదా చేసే ప్రయోజనాలను గ్రామస్తులకు తెలియచేశారు. అలాగే వాలంటీర్లు గ్రామ ప్రజలకు ఆధార్ ఆధారిత సేవలు, డిజిటల్ పేమెంట్స్, ఆన్‌లైన్ హెల్త్ %డ% ఎడ్యుకేషన్ సౌకర్యాలు వంటి అంశాలపై ప్రజలకు తెలియచేసి వారిని చైతన్యపర్చారు.